# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 3 సంచిక : 26 శుక్రవారం 18 అక్టోబర్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## కొత్త సీజేఐగా సంజీవ్ ఖన్నా?

- జస్టిస్ సంజీవ్ ఖన్నాకు రెండు దశాబ్దాల జుడిషియల్ అనుభవం
- మరో నెల రోజుల్లో కొత్త చీఫ్ జస్టిస్ రాబోతున్నారు.
- నవంబర్ 10, 2024న ముగియనున్న ప్రస్తుత సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ పదవీ కాలం
- తదుపరి సీజేఐగా సీనియర్ జడ్జి అయిన జస్టిస్ సంజీవ ఖన్నా పేరుని కేంద్రానికి సూచించిన డివై చంద్రచూడ్

## మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాదు..

# మూసీ ప్రక్షాళన

- మూసీ ప్రాజెక్టులో నాకేం ప్రయోజనం లేదు
- నేనేం అందాల భామల కోసం పని చేయడం లేదు
- మూసీ ప్రాజెక్టు వల్ల తనకేమీ ఆర్థిక ప్రయోజనం లేదన్న రేవంత్ రెడ్డి
- మూసీ ప్రాజెక్టు అగ్రిమెంట్ విలువ రూ.141 కోట్లు అని స్పష్టీకరణ
- మూసీ ప్రాజెక్టుపై విషం ఎందుకు చిమ్ముతున్నారు
- విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలి
- గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారు
- గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చింది
- 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారు



హైదరాబాద్

మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు వల్ల తనకేమీ ఆర్థిక ప్రయోజనం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - మిగతా 3లో

## గ్రూప్-1 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారులకు సీఎస్ ఆదేశం
- గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్
- గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారు
- హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు
- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

హైదరాబాద్

ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ - మిగతా 3లో



## ప్రశ్నించడం బంద్ అయితే..

# తెలంగాణ మూగబోతది



- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు
- తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు
- బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే
- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు.
- బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక : కేటీఆర్
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి

హైదరాబాద్

రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం.. ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో - మిగతా 3లో



## ఈ రాష్ట్రాల్లో త్వరలో గవర్నర్ల బదిలీలు

- అక్టోబర్, నవంబర్ నెలల్లో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గవర్నర్లను బదిలీ చేసే అవకాశం
- మూడు నుంచి ఐదు సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న రాష్ట్రాల గవర్నర్‌లను బదిలీలు చేయాలని నిర్ణయం
- ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, కేరళ, జమ్మూ కాశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతాలల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు మారే అవకాశం

## మరో ఉద్యమానికి మాదిగ, ఉపకులాలు సిద్ధం కావాలి

- మందకృష్ణ మాదిగ పిలుపు
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ
- ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామన్న రేవంత్ మాటలకు విలువ లేకుండా పోయింది
- తేనె పూసిన కత్తిలా ఆయన మాటలు ఉంటాయి
- ప్రజలను నమ్మించడంలో ఘనుడే.. మోసం చేయడంలో అంతకంటే ఘనుడు.



హైదరాబాద్

మాదిగలను నమ్మించి నమ్మక ద్రోహానికి పాల్పడ్డ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాల్సింది మాదిగ, ఉపకులాలకు పిలుపునిస్తున్నామని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మందకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఏడాది ఆగస్టు 1వ తేదీన నిండు శాసనసభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తొలుత దేశంలో తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తదని హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందన్నారు. ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఎస్సీ రిజర్వేషన్ల అమల్లో పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ముందు వసరులో ఉన్నాయని మందకృష్ణ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ - మిగతా 3లో



## హర్యానా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ

- ముచ్చటగా మూడోసారి కొత్త ప్రభుత్వాన్ని నెలకొల్పిన బీజేపీ
- హరియాణా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాయబ్ సింగ్ సైనీ
- నాయబ్ సింగ్ సైనీతోపాటు మరో 13 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.
- ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం

# 23న కేబినెట్

- ఈనెల 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది.
- పలు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం
- హైడ్రాకు చట్టబద్ధత, రైతు భరోసా, రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలు చర్చకు రానున్నాయి
- ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులతో పాటు కుల గణన వంటి అంశాలపై సమావేశంలో చర్చించే అవకాశం



హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈనెల 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. హైడ్రాకు చట్టబద్ధత, రైతు భరోసా, రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలు చర్చకు రానున్నాయిఈనెల 23వ తేదీన తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన - మిగతా 3లో




## పెరగనున్న మద్యం ధరలు

- సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది.
- ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా భారీగా ఉదాయం వచ్చింది
- ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి
- రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి

# ఈ రాష్ట్రాల్లో త్వరలో గవర్నర్ల బదిలీలు

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం అక్టోబర్, నవంబర్ నెలల్లో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గవర్నర్లను బదిలీ చేసే అవకాశం ఉంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్‌లు, లెఫ్టినెంట్ గవర్నర్‌లు ఇప్పటికే మూడు నుంచి ఐదు సంవత్సరాలకు పైగా పనిచేసినందునా బదిలీల ప్రక్రియ జరపాలని నిర్ణయించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, కేరళ, జమ్మూ కాశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూలలో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు మారనున్నారు. జమ్మూ కశ్మీర్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నాలుగేళ్లకు పైగా పదవిలో ఉన్నారు. సిన్హా స్థానంలో ఆర్‌ఎస్‌ఎస్‌తో సంబంధాలున్న, అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన బీజేపీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్‌ను భర్తీ చేసే అవకాశం ఉందని ఊహాగానాలు జోరందుకున్నాయి. ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ఐదు ఏళ్లకుపైగా కేరళ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు వేరే పదవి ఇచ్చే అవకాశం ఉంది. అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్ దేవేంద్ర కుమార్ జోషి పదవీ విరమణ చేయవచ్చు. లేదంటే కేరళ, జమ్మూ కశ్మీర్‌లకుగానూ ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.



**త్వరలోనే..**

కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌లు మూడేళ్లకు పైగా తమ పదవుల్లో కొనసాగుతున్నారు. జులై 15, 2021న బాధ్యతలు స్వీకరించిన గోవా గవర్నర్ %ూా% శ్రీధరన్ పిళ్లై, జూలై 15, 2021 నుండి పదవిలో ఉన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కూడా మూడేళ్లకు పైగా పదవీకాలం పూర్తి చేసుకున్నారు. అలాగే మధ్యప్రదేశ్ గవర్నర్ మంగూభాయ్ సి పటేల్ ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్‌కు సంబంధించి 3 ఏళ్ల పదవీ కాలం పూర్తయింది. ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ ఐదేళ్లు... తమిళనాడు ఆర్‌ఎన్ రవి, గోవా పీఎస్ శ్రీధరన్ పిళ్లై మూడేళ్లుగా గవర్నర్ పదవిలో ఉన్నారు. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత పునర్వ్యవస్థీకరణ జరగవచ్చని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయని సీనియర్ బీజేపీ నేతలను గవర్నర్ లేదా ఎల్‌జీలుగా నియమించే అవకాశం ఉంది. మాజీ ఎంపీలు అశ్వనీ చౌబే, వీకే సింగ్, ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ ఈ జాబితాలో ఉన్నాయి.

# కొత్త సీజేఐగా సంజీవ్ ఖన్నా?

**న్యూఢిల్లీ :** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా మరో నెల రోజుల్లో కొత్త చీఫ్ జస్టిస్ రాబోతున్నారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా(సిజెఐ) డివై చంద్రచూడ్ సుప్రీం కోర్టు సీనియర్ జడ్జి అయిన జస్టిస్ సంజీవ ఖన్నా పేరుని కేంద్రానికి సూచించారు. గత శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ కు లేఖ రాసింది. ఆ లేఖలో ఆయన తదుపరి చీఫ్ జస్టిస్ పేరుని ప్రస్తావించాలని.. మెమోరాండమ్ ప్రొసీజర్ ప్రకారం రెకమెండ్ చేయాలని అడిగింది. ప్రస్తుత సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ పదవీ కాలం నవంబర్ 10, 2024న ముగియనుంది. రెండేళ్ల క్రితం ఆయన డిసెంబర్ 17, 2022న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి భారతదేశపు 50వ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసిన తరువాత సుప్రీం కోర్టులోని మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. జస్టిస్ డివై చంద్రచూడ్ తండ్రి వైవి చంద్రచూడ్ భారతదేశపు సుప్రీం కోర్టు లో సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. ఆయన ఫిబ్రవరి 22, 1978 నుంచి జూలై 11, 1985 వరకు ఏడు సంవత్సరాలకు పైగా సిజెఐ పదవిలో ఉన్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా నవంబర్ 10, 2024 నుంచి మే 13, 2025 వరకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా పదవి చేపట్టనున్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో



ప్రస్తుతం సిజెఐ చంద్రచూడ్ తరువాత ఆయనే సీనియర్ మోస్ట్ జడ్జి. జస్టిస్ సంజీవ్ ఖన్నా జనవరి 2019 నుంచి సుప్రీం కోర్టులో జడ్జిగా సేవలు అందిస్తున్నారు. సుప్రీం కోర్టులో ఆయన పనితీరు, తీసుకున్న నిర్ణయాలుతో ప్రశంసలందుకున్నారు. ఆయన జుడిషియల్ కెరీర్ లో ఒక వివాదం ఉంది. సుప్రీం కోర్టు జడ్జిగా ఆయన నియామకం చాలా వివాదాస్పదంగా జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు సుప్రీం కోర్టు జడ్డిగా నియామక ప్రక్రియలో ఆయన కంటే 33 సీనియర్ జడ్జీలు ఉండగా.. వయసులో, అనుభవంలో చాలా చిన్నవాడైన సంజీవ్ ఖన్నాకు ఆ అవకాశం లభించింది. అయితే ఈ వివాదాన్ని జస్టిస్ సంజీవ్ ఖన్నా తన పనితీరుతో కొన్ని నెలల్లోనే అధిగమించారు.ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ హయాంలో దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు.. ఎమర్జెన్సీకి నిరసనగా సుప్రీం కోర్టు జడ్జి అయిన జస్టిస్ హన్స్ రాజ్ ఖన్నా తన పదవికి రాజీనామా చేశారు. జస్టిస్ హన్స్ రాజ్ ఖన్నా సోదరుడి కుమారుడే ఈ జస్టిస్ సంజీవ్ ఖన్నా. జస్టిస్ హన్స్ రాజ్ ఖన్నా తన పదవి కాలంలో సుప్రీం కోర్టులో అందించిన సేవలకు గుర్తింపు పొందారు.

**జస్టిస్ సంజీవ్ ఖన్నాకు రెండు దశాబ్దాల జుడిషియల్ అనుభవం**

సుప్రీం కోర్టులో జడ్డిగా నియామకం పొందే ముందు జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టులో 14 సంవత్సరాలు సేవలందించారు. ట్యాక్సేషన్, కమర్షియల్ చట్టాలలో ఆయనకు మంచి పట్టు ఉంది. గత రెండు దశాబ్దాలుగా ఈ రంగాలలో ఆయన పలు కీలక తీర్పులు వెలువరించారు. మే 14, 1960లో జన్మించిన సంజీవ్ ఖన్నా ఢిల్లీ యూనివర్సిటీ నుంచి లా డిగ్రీ పూర్తి చేసి.. 1983లో లాయర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు. ఢిల్లీ జిల్లా కోర్టుల్లో ఆయన తన కెరీర్ ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హై కోర్టు, ట్రిబనల్స్ లో వాదించేవారు. సంజీవ్ ఖన్నా ఎక్కువగా రాజ్యాంగ చట్టాలు, డైరెక్ట్ ట్యాక్స్, కంపెనీ లా, భూ చట్టాలు, పర్యావరణ చట్టాలు, బిజినెస్ కార్పొరేట్ తగాదాల్లో ఆర్బిట్రేషన్ లాంటి కేసులు ఆయన వాదించారు.

# హర్యానా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ

**ఛండీఘడ్ :** ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ.. ఆ రాష్ట్రంలో మరోసారి అధికారాన్ని చేపట్టి.. చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఆ రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీకి లేని విధంగా హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసి ముచ్చటగా మూడోసారి కొత్త ప్రభుత్వాన్ని నెలకొల్పింది. ఇక మరోసారి నాయబ్ సింగ్ సైనీ.. హర్యానా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నాయబ్ సింగ్ సైనీతోపాటు మరో 13 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీలు హాజరయ్యారు. వీరితోపాటు దేశంలోని 18 ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు కూడా హాజరయ్యారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారు.చండీగఢ్ సమీపంలోని పంచకుల పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో 54 ఏళ్ల నాయబ్ సింగ్ సైనీతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణ స్వీకారం చేయించారు. ఇక ప్రమాణ స్వీకారానికి ముందు వాల్మీకి ఆలయంలో నాయబ్ సింగ్ సైనీ పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా అభివృద్ధిలో వేగంగా ముందుకువెళుతుందని సీఎం చెప్పారు. 1970లో పుట్టిన నాయబ్ సింగ్ సైనీ.. రాజకీయాల్లోకి వచ్చి 3 దశాబ్దాలు అవుతోంది. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలో రాజకీయాల్లోకి వచ్చిన సైనీ.. 2014లో నారాయిన్‌గఢ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 2016లో మంత్రి పదవి దక్కించుకున్నారు. అప్పటి నుంచి తన రాజకీయ ప్రస్థానం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఈ క్రమంలోనే 2019 లోక్‌సభ ఎన్నికల్లో కురుక్షేత్ర నుంచి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిర్మల్ సింగ్‌ను భారీ తేడాతో ఓడించారు.ముఖ్యమంత్రితోపాటు మరో 13 మంది ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు దక్కాయి. కులసమీకరణాలు అన్నీ పక్కాగా చూసుకుని బీజేపీ మంత్రి పదవుల కేటాయింపు చేసింది. ఇందులో దళితులు, బ్రాహ్మణులు, జాట్ వర్గాల నుంచి ఇద్దరు చొప్పున ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు వచ్చాయి. ఓబీసీ నుంచి నలుగురికి కేబినెట్‌లో చోటు దక్కగా.. రాజ్‌పుత్, పంజాబీ, బనియా వర్గాల నుంచి ఒక్కొక్కరినీ మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేంద్రమంత్రి రావ్ ఇంద్రజీత్ కుమార్తె ఆర్తీ రావు కూడా సైనీ కేబినెట్‌లో



మంత్రిగా ప్రమాణం చేశారు.ఎగ్జిట్ పోల్స్ అంచనాలను పటాపంచలు చేస్తూ.. ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని విజయాన్ని దక్కించుకుంది. 90 మంది సభ్యులు ఉన్న హర్యానా అసెంబ్లీలో బీజేపీ నుంచి 48 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్ సింగ్ సైనీనే మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు అధిష్ఠానంతోపాటు స్థానిక నాయకత్వం మొగ్గు చూపడంతో సీఎం కుర్చీ సైనీకే దక్కింది. బుధవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష భేటీలో సైనీని ఎన్నుకున్నారు.

**జమ్మూలో ఒమర్ అబ్దుల్లా..**

హరియాణాతోపాటు ఎన్నికలు జరిగిన జమ్మూకశ్మీర్‌లో బుధవారం నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం కొలువుతీరింది. శ్రీనగర్‌లోని షెరి ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కొత్త సీఎంగా ఒమర్ అబ్దుల్లాతో ప్రమాణం చేయించారు. ఉప ముఖ్యమంత్రిగా జమ్మూకు చెందిన సురిందర్ చౌధరి, మరో నలుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక తదితరులు హాజరయ్యారు.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అరెస్ట్‌కు వారెంట్

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రైబ్యునల్ గురువారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అరెస్టు వారెంట్లు జారీ అయిన వారిలో అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు సైతం ఉన్నారు. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో జరిగిన మారణ హోమం, ఇతర నేరారోపణలపై క్రైమ్ ట్రైబ్యునల్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై జస్టిస్ మహ్మద్ గోలం ముర్తాజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం వెల్లడించారు. నవంబర్ 18లోగా షేక్ హసీనా సహా మొత్తం 46 మందిని అరెస్ట్ చేసి హాజరుపరచాలని ధర్మాసనం అధికారులను ఆదేశించింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా సాగిన విషయం తెలిసిందే. ఉద్యమాన్ని అణిచివేసేందుకు షేక్ హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విద్యార్థి నేతలు ఆరోపించారు. హింసాత్మక ఘటనలో వందలాది మంది



ప్రాణాలు కోల్పోయారు. నిరసనలు మరింత ఉధృతం కావడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చారు. ఆమె ప్రస్తుతం భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. హసీనా రాజీనామా తర్వాత నోబెల్ గ్రహీత, ఆర్థిక వేత్త మొహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమంలో హింసకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నది.

## పౌరసత్వ చట్టంలోని సెక్షన్-ఎ రాజ్యాంగబద్ధమే..

**సమర్థించిన సుప్రీంకోర్టు..**



పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్‌ఏ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోమిశ్రా ధర్మాసనం 4:1 మెజారిటీతో రాజ్యాంగబద్ధతను సమర్థిస్తూ గురువారం తీర్పును వెలువరించింది. అయితే, న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్దివాలా మాత్రమే రాజ్యాంగ విరుద్ధమంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. విదేశీయులను భారత పౌరులుగా గుర్తించినా.. పదేళ్ల వరకు ఓటేసే హక్కు ఉండదన్నారు. బంగ్లాదేశ్ (గతంలో తూర్పు పాకిస్థాన్) నుంచి శరణార్థుల రాక అసోం జనాభా సమతౌల్యతను తీవ్రంగా ప్రభావితం చేసిదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ రాష్ట్రంలోని అసలైన నివాసితుల రాజకీయ, సాంస్కృతిక హక్కులను ఉల్లంఘించిందని పిటిషన్లు ఆరోపించారు. విచారణ సందర్భంగా సీజేఐ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అసోం అకార్డ్ రాజకీయ పరిష్కారమని.. సెక్షన్-6ఎ అనేది చట్టబద్ధమైన మార్గమని పేర్కొన్నారు. నిబంధనలు రూపొందించేందుకు మెజార్టీతో కూడిన పార్లమెంట్‌కు ఆ శక్తి ఉందన్నారు.

మానవీయ ఆందోళనలను పరిష్కరించడంతోపాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత సెక్షన్‌కు ఉందని.. ఇందులో కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదేనన్నారు. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసిందని. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని చెబుతోందని.. ఈ సెక్షన్ అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదని.. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదని సీజేఐ వ్యాఖ్యానించారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్6ఎ మేరకు 1966 జనవరి నుంచి 1971 మార్చి 25లోపు అసోంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ రూల్‌ని 1985లో అసోం అకార్డ్ తర్వాత తీసుకువచ్చారు. అసోంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించినవారితో కేంద్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ఇది. దీని చట్టబద్ధతపై అసోంలోని కొన్ని స్థానిక గ్రూపులు సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనతో పాటు రాజకీయ హక్కులను హరించడమేనని ఆయా గ్రూపులు వాదించాయి.

## 1,200 కోట్ల కుంభకోణం దర్యాప్తులో ఫోర్జరీ..

**ఐపీఎస్ అధికారిణిపై సీబీఐ కేసు**

**ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపీఎస్ అధికారిణిపై ఆరోపణలు**


**ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసం చేసినట్లు ఆరోపణలు**



**ముంబై:** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపీఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సీఐడీ దర్యాప్తులో ఇది బయటపడింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ.1,200 కోట్ల కుంభకోణం వెలుగుచూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేర విభాగం డీసీపీగా ఉన్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు. అయితే ఒకే రోజు ఒకే నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదుదారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించడంలో ఆమె ప్రమేయం ఉన్నట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. దీంతో సీఐడీ నివేదిక ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదు చేయాలని పూణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది.

మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సీబీఐకి బదిలీ చేశారు. దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, చీటింగ్ కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సీబీఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బీ, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుందా




**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీతోపాటు, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ విస్తరణ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న అన్ని రాష్ట్రాల్లో బరిలో నిలిచి అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ఇటీవల జమ్మూ కశ్మీర్, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆప్, హరియాణాలో ఖాతా తెరవలేకపోయింది. జమ్మూ కశ్మీర్‌లో ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. అయితే రానున్న కొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార?ండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆప్ ఈ రాష్ట్రాల ఎన్నికల్లో పోటీ చేస్తుందా?

**'ఇండియా'కే మద్దతు..**

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. జార?ండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసే అవకాశం లేదు. రాజకీయ శూన్యత లేని రాష్ట్రాల్లో రెండు, మూడు సీట్ల కోసం ఇతర పార్టీలతో చర్చలు జరపడం వ్యర్థమని పార్టీ సీనియర్ నేతలు భావిస్తున్నారు. మహారాష్ట్రలో ఆప్ క్యాడర్ విస్తరించాలని అనుకుంటోంది. అయితే ఇందుకు కేజ్రీవాల్ సహా పార్టీ అధిష్టానం ఆసక్తి చూపట్లేదు. బదులుగా మహారాష్ట్రలో ఇండియా కూటమి పార్టీలకు మద్దతు తెలపాలని భావిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ ముఖాముఖిగా సాగే ఎన్నికల్లో ఆప్ బరిలో నిలిస్తే.. కాంగ్రెస్సే ఎక్కువగా నష్టపోతోంది. పలు రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే విషయం స్పష్టమైంది. దీంతో మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో నేరుగా పోటీ చేసే బదులు ఇండియా కూటమికి మద్దతు పలకాలని ఆప్ భావిస్తోంది. బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలిపోయే అవకాశం ఉన్నందున ఓటర్లలో గందరగోళం సృష్టించకూడదనే ఉద్దేశంతో మహారాష్ట్రలో పోటీకి దూరంగా ఉండాలని పార్టీ నిర్ణయించింది. రెండు రాష్ట్రాల్లో పరిస్థితిని అంచనా వేశాకే తాము ఈ నిర్ణయానికి వచ్చామని సీనియర్ నేత ఒకరు తెలిపారు. ఈ ఏడాది మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే దశలో, జార?ండ్‌లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. జార్ఖండ్‌లో మొదటి దశ పోలింగ్ నవంబర్ 13న, రెండో దశ నవంబర్ 20న జరగనుంది. రెండు రాష్ట్రాల ఫలితాలు నవంబర్ 23న వెల్లడికానున్నాయి.

**2019లో...**

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 2019లో కూడా మహారాష్ట్ర, జార?ండ్‌లలో పోటీ చేసింది. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాల్లో 24 స్థానాల్లో బరిలో నిలవగా 23 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది. జార్ఖండ్‌లోని 81 స్థానాలకు గానూ ఆ పార్టీ 26 స్థానాల్లో పోటీ చేయగా అభ్యర్థులందరూ డిపాజిట్లు కోల్పోయారు. ఇటీవల జరిగిన హరియాణా ఎన్నికల్లో 90 స్థానాలకుగానూ 89 చోట్ల పోటీ చేసిన ఆప్ కేవలం 1.53 ఓట్ల శాతం మాత్రమే సాధించి డిపాజిట్లు పోగొట్టుకుంది. ఇక్కడ బీజేపీ 48 స్థానాల్లో గెలుపొందగా, కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది.

# మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాదు.. మూసీ ప్రక్షాళన

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. తానేమీ అందాల మేడలు... అందాల భామల కోసం పని చేయలేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మూసీ ప్రాజెక్టు వల్ల తనకు ఏమైనా ఆర్థిక ప్రయోజనం ఉందా? అని ప్రశ్నించారు. ఆదాయాన్ని పెంచాలి... పేదలకు పంచాలనేదే తమ విధానం అన్నారు. ఇందులో తనకు స్వార్థం లేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాదని... ప్రక్షాళన అన్నారు. ఈ ప్రాజెక్టు వద్దంటే చెప్పాలని... వదిలేద్దామన్నారు. మూసీ విషం హైదరాబాద్ నగరాన్నే కాదు... నల్గొండనూ మింగుతోందన్నారు. నల్గొండ ప్రజలు ఈ అంశంపై మాట్లాడకుంటే ఎలా? అన్నారు. తనకేదో స్వార్థం ఉన్నట్లు తనను నిందిస్తున్నారని, కానీ తనను విమర్శించేది ఓ దోపిడీ దొంగ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు తనను తిడితే బాధపడనన్నారు.

విద్యావంతుల నుంచి నిరక్షరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు సీఎం. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని



సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనల తోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

**మూసీ ప్రాజెక్టు అగ్రిమెంట్ విలువ రూ.141 కోట్లు**

మూసీ ప్రాజెక్టు లక్షన్నర కోట్ల ప్రాజెక్టు అని ఆరోపణలు చేస్తున్నారని... కానీ ఇది కేవలం రూ.141 కోట్ల అగ్రిమెంట్ అని స్పష్టం చేశారు. లక్షన్నర కోట్లు అని చెప్పి మింగేయడానికి ఇదేమైనా కాళేశ్వరం ప్రాజెక్టా? అని ప్రశ్నించారు. మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఉంటున్న వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామన్నారు.

**మూసీ ప్రాజెక్టుపై విషం ఎందుకు చిమ్ముతున్నారు?**

గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహం, హైదరాబాద్ సమతామూర్తి ప్రాజెక్టును చేపట్టింది మెయిన్‌హార్ట్స్ సంస్థనే అని తెలిపారు. అదే సంస్థ మూసీ ప్రాజెక్టు చేపడితే ఎందుకు తప్పు పడుతున్నారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టుపై విషం చిమ్మడం ఏమిటని మండిపడ్డారు. తాను కెప్టెన్ వంటి వాడినని... టీమ్ అంతా వద్దంటే తాను ఒక్కడిని ఎలా అడుతానని ప్రశ్నించారు. మీరంతా వద్దంటే తాను ఈ టెండర్ క్యాన్సిల్ చేయడానికి సిద్ధమని వెల్లడించారు.

**వర్షం వస్తే చెన్నై, బెంగళూరు నగరాలను చూశారా?**

మూసీ పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో నగరానికి ఇబ్బందులు వస్తాయన్నారు. వర్షం వస్తే చెన్నై, బెంగళూరు నగరాలు ఎలా అవుతున్నాయో ఇప్పటికే మనం చూశామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఖమ్మం, విజయవాడ మునిగిన విషయం గుర్తించాలన్నారు. వయనాడ్ పరిస్థితిని అందరం చూశామన్నారు.

**జైలుకు పంపిస్తే తిండి వేస్ట్**

నాగోల్ సుందరీకరణ పేరుతో చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. ఈ అంశంలో వారిని జైలుకు కూడా పంపించవచ్చునని... కానీ జైల్లో తిండి కూడా వేస్ట్ అన్నారు. మూసీ ప్రాజెక్టుపై చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. అధికారం కోల్పోయాక ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అడ్డుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని విమర్శించారు. అధికారం ముసుగులో దోచుకున్న బందిపోట్లు దొంగలు వీరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూట్యూబ్‌తో అధికారం వస్తుందని భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. అలాంటి బందిపోటు దొంగలు మూసీని అడ్డుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల ఉచ్చులో ప్రజలు పడవద్దని కోరారు. నగరంలో బఫర్ జోన్‌లో పదివేల ఇళ్లు ఉన్నాయని, వారిని ఎలా ఆదుకోవాలనేదే తమ ఆలోచన అన్నారు. ఈ నగరాన్ని ఏం చేయాలనుకుంటు న్నారని ప్రశ్నించారు. మూసీ విషయంలో మనం చరిత్రహీనులుగా మిగిలి పోకూడదన్నారు. మూసీ ప్రక్షాళన కోసం మంచి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. అందరి సహకారం ఉంటేనే మూసీ ప్రాజెక్టు విషయంలో ముందుకు సాగే అవకాశం ఉంటుందన్నారు.

# ప్రశ్నించడం బంద్ అయితే.. తెలంగాణ మూగబోతది

-మొదటిపేజీ తరువాయి

అతిపెద్ద బిల్డింగ్ కట్టాను.. కానీ 8 ఏండ్లలో మున్సిపల్ మంత్రిగా ఉన్న మిమ్మల్ని కలిసే అవసరం రాలేదు. కానీ ఇప్పుడు మొదటిసారి కలుస్తున్నాను. అప్పుడు కేసీఆర్ భయంతో అధికారులు పని చేసేవారు.. మంత్రులను కలిసే పరిస్థితి రాలేదు. కానీ ఇప్పుడు కరెంట్ కనెక్షన్ కోసం ఫోన్ చేసినందుకు రూ. 25 లక్షలు తీసుకున్నారట. ఈ విషయాన్ని సదరు బిల్డర్ చెప్పి బాధపడినట్లు కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు.

**బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు..**
**ఇది తెలంగాణ ప్రజల గొంతుక : కేటీఆర్**

బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ. ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. ఈ పార్టీ మన తెలంగాణ ప్రజలది అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్‌నే శత్రువుగా చూడాల్సిన అవసరం లేదు. తెలంగాణ సమాజానికి మరింత డేంజరస్ పార్టీ బీజేపీనే. మతాలను అడ్డంపెట్టుకుని, మతపరమైన రాజకీయాలు చేస్తూ.. దేవుడిని అడ్డుపెంట్టుకుని పిల్లలను రెచ్చగొడుతున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ



పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి జిల్లాలో బీఆర్ఎస్వీ సమావేశాలు జరగాలి. మండలం, నియోజకవర్గం స్థాయిలో కమిటీలు వేసుకుందాం. సమర్థవంతమైన విద్యార్థి నాయకులు ఉన్నారు. వారిని జిల్లాలకు పంపుదాం. మండల కమిటీ, కాలేజీ కమిటీలను భర్తీ చేసి కొత్త నాయకత్వాన్ని ఎంకరేజ్ చేసుకుందాం. ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో క్రియాశీలక పాత్ర పోషించాలి. కేసులకు భయపడొద్దు.. లీగల్ సెల్‌ను బలోపేతం చేస్తున్నాం. విద్యార్థి నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్వీ లేని కాలేజీ ఉండొద్దు. విద్యార్థి నాయకులకు రాజకీయంగా అవకాశాలు ఇస్తాం. మున్సిపల్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు ఇతర పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

**చిట్టి నాయుడి పాలనలో ప్రతి ఒక్కరికి బాధలే..**
**నిప్పులు చెరిగిన కేటీఆర్**

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చిట్టి నాయుడి పాలనలో ప్రతి ఒక్కరి బాధ పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు జరుగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నో ప్రాణత్యాగాలతో ఏర్పడ్డ రాష్ట్రం ఇది. మీ త్యాగాలతో పునీతమైన నేల ఈ తెలంగాణ నేల. ఈ పదేండ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో పని చేశాం. నీళ్లల్లో సంపూర్ణమైన విజయం సాధించాం. కాళేశ్వరం వంద శాతం పూర్తయింది. పాలమూరు – రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులు 95 శాతం పూర్తయ్యాయి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు ఇచ్చి దశాబ్దాల తాగునీటి గోసను సమూలంగా తుడిచిపెట్టాం అని కేటీఆర్ తెలిపారు.

**ఎవరికి ఏ కష్టం వచ్చినా తెలంగాణ భవన్‌కే..**

నిధుల విషయానికి వస్తే.. 2014లో తలసరి ఆదాయంలో తెలంగాణ 14వ స్థానంలో ఉండే. గతేడాది కేసీఆర్ దిగిపోయే నాటికి తలసరి ఆదాయంలో నంబర్ వన్ స్థానానికి ఎదిగాం. అన్ని వర్గాల కుటుంబాల్లో ఒక ఆర్థిక భరోసా నింపామని కేటీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారు.. 10 జిల్లాల నుంచి ఆశా కార్యకర్తలు వచ్చి తమ బాధలు చెప్పుకున్నారు. మా జీతం రూ. 1500 ఉంటే.. అడగకముందే రూ. 9900 చేసిన మహానుభావుడు కేసీఆర్ అని ఆశా కార్యకర్తలు తెలుపుతున్నారు. మాకు ఆశ పెట్టి మోసం చేశారని ఆవేదన చెందారు. 9 వేలు ఏంది.. 18 వేలు ఇస్తామని చెప్పి పత్తా లేకుండా పోయారు. మా కోసం మాట్లాడండి అని కోరారు. సందర్భానుసారంగా సమావేశాలు నిర్వహించి చిట్టి నాయుడిని వణికించి, న్యాయం చేస్తామని ఆశా కార్యకర్తలకు భరోసా ఇచ్చినట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

**95 శాతం రిజర్వేషన్లకు తూట్లు..**

గ్రూప్-1 వాయిదా కోసం అశోక్ నగర్‌లో నిన్న రాత్రి అభ్యర్థులు రోడ్డెక్కారు. రిజర్వేషన్ల అమలు విషయంలో అన్యాయం జరుగుతుంది. 95 శాతం రిజర్వేషన్లకు తూట్లు పొడుతున్నారు. మాకు ఉద్యోగాలు రాకుండా చిట్టి నాయుడు మోసం చేస్తున్నారని అభ్యర్థులు ఆరోపించారు. 60 శాతం రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కల్పించేవారు. మిగతా 40 శాతం ఓపెన్ కోటాలో జనరల్ కేటగిరిలో కూడా మెరిట్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అవకాశం కల్పించేవారు. కానీ ఇవాళ దాన్ని కూడా తుంగలో తొక్కారు. జీవో 55ను రద్దు చేసి జీవో 29ని అమలు చేస్తున్నారు. పరీక్ష రాసేందుకు మాకు అభ్యంతరం లేదు. 3 లక్షల మందిలో 30 వేల మందికి మేం క్వాలిఫై అయ్యాం.. కానీ పరీక్ష రాసిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వం లోపభూయిష్ట ఉత్తర్వులు తప్పని పరీక్షలను రద్దు చేస్తే మళ్లీ రాయాల్సిన పరిస్థితి వస్తదని గ్రూప్-1 అభ్యర్థులు అంటున్నారు.

**రైతులు తిట్టని తిట్టు తిడుతున్నారు..**

సీఎం రేవంత్ రెడ్డి మూర?పు విధానాల వల్ల గాంధీ భవన్, బీజేపీ ఆఫీసు వైపు జనాలు చూడడం లేదు. చలో తెలంగాణ భవన్ అని ఇటు వైపు వస్తున్నారు. హైడ్రా బాధితులు కూడా వచ్చారు. చిట్టి నాయుడి పాలలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. రైతులు తిట్టని తిట్టు తిడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇవ్వలేదు. బతుకమ్మ చీర దిక్కు లేదు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మ చీరలు, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫా వచ్చేవి అని ఆడబిడ్డలు బాధపడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ తెలిపారు.

# కౌంటర్లకు ప్రతి కౌంటర్లతో గులాబీకి డైలమా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్‌కు అన్నీ బ్యాక్ ఫైర్ అవుతున్నాయి. ఏ అంశంతో ముందుకు వెళ్దామనుకున్న సక్సెస్ కావడం లేదనే అభిప్రాయం పార్టీ నేతల్లో ఉంది. అమృత్ స్కీంలో స్కాం ఆరోపణలు.. మూసీ లూటిఫికేషన్ కామెంట్.. హైడ్రా విషయంలో ఆర్డినెన్స్‌తో బ్రేక్.. ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌లోనూ చేసిన వ్యాఖ్యలన్నీ రివర్స్ అవుతున్నాయి. అన్నీ గత ప్రభుత్వ నిర్ణయాలేనని ప్రస్తుత సర్కారు క్లారిటీ ఇవ్వడంతో పాటు సీఎం వేదికలపై స్పష్టంగా చెబుతుండటంతో కక్కలేక మింగలేని పరిస్థితి బీఆర్ఎస్‌కు నెలకొంప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. ప్రస్తుతం చేసే పనులన్నీ ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా చేస్తున్నారని పార్టీ వర్కింగ్ కేటీఆర్ తన విమర్శలతో స్పీడ్ పెంచారు. కానీ ఆయన వ్యూహాలన్నీ బెడిసి కొడుతున్నాయి. ప్రతి అంశం ఫెయిల్ అవుతోందని పార్టీలోనే చర్చకు దారితీసింది. అమృత్ స్కీం టెండర్లలో అవినీతి జరిందని.. ఏకంగా రూ.8,888 కోట్ల స్కాం జరిగిందంటూ కేటీఆర్ ఆరోపించారు. అందులో సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది అయిన సృజన్‌రెడ్డికి సంబంధించిన కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్లు కట్టబెడ్డారంటూ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సృజన్‌రెడ్డి స్పందించి కేటీఆర్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ నోటీసులో తెలిపారు. తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.ప్రతిసారి తనపై ఆరోపణలు చేసే ప్రత్యర్థి పార్టీల లీడర్లకు లీగల్ నోటీసులు పంపే కేటీఆర్‌కు.. సృజన్‌రెడ్డి లీగల్ నోటీసులు పంపించడం ఇప్పుడు పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కూడా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అమృత్ టెండర్లపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని అభిప్రాయపడ్డారు. సృజన్‌రెడ్డి అనే వ్యక్తి రేవంత్‌రెడ్డికి సొంత బావమరిది కాదని.. తనకు అల్లుడు అవుతారని చెప్పుకొచ్చారు. సృజన్‌రెడ్డికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.మూసీ ప్రక్షాళనపై కేటీఆర్ తీవ్రవిమర్శలు చేశారు. హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట అని మండిపడ్డారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమీషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు.. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట... ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే అని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు. మూడ్రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇండ్లు కోల్పోతున్నవారికి 'డబుల్' ఇండ్లు, రూ.25 వేలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య కల్పిస్తామనే భరోసా ఇచ్చారు. 2017లో బీఆర్ఎస్ మూసీ సుందరీకరణకు రూపకల్పన చేసిందని దానినే కొనసాగిస్తున్నామని సీఎం వెల్లడించారు. దీంతో బీఆర్ఎస్ ఒక్కసారిగా డైలమాలో పడింది.హైడ్రా విషయంలోనూ బీఆర్ఎస్‌కు బ్యాక్ ఫైర్ అయింది.


## మరో ఉద్యమానికి మాదిగ, ఉపకులాలు సిద్ధం కావాలి

-మొదటిపేజీ తరువాయి

అమలు చేస్తామన్న రేవంత్ మాటలకు విలువ లేకుండా పోయింది. తేనే పూసిన కత్తిలా ఆయన మాటలు ఉంటాయి. ప్రజలను నమ్మించడంలో ఘనుడే.. మోసం చేయడంలో అంతకంటే ఘనుడు. మాదిగల పట్ల ఆయన మాటలు తేనే పూసినట్టు ఉంటాయి. కానీ అవి మాకు తీపిని అందించవు. మాకు చేదుగానే, మోసంగానే ఉంటాయని మందకృష్ణ తెలిపారు. పరీక్షల నిర్వహణ కానీ అన్ని నోటిఫికేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని రేవంత్ రెడ్డి శాసనసభా వేదికగా చెప్పాడు. దీన్ని కూడా ఆయన విస్మరించాడు. ఇవాళ మాదిగల పొట్ట కొట్టింది రేవంత్ ప్రభుత్వం. 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసి అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించారు. ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే అంతకుముందున్న నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేస్తామన్న రేవంత్.. అది అమలు చేయకుండానే నియామక పత్రాలు అందజేశారు. ఇంది మాదిగ బిడ్డల పొట్ట కొట్టినట్టు కాదా..? అని రేవంత్ రెడ్డిని మందకృష్ణ మాదిగ నిలదీశారు.

## గ్రూప్-1 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

-మొదటిపేజీ తరువాయి



ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

## 23న తెలంగాణ కేబినెట్

-మొదటిపేజీ తరువాయి

సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరుగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం ప్రకటన జారీ చేశారు. మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. హైడ్రాకు చట్టబద్ధతతో పాటు అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించనున్నారు. జీహెచ్ఎంసీ అధికారాలు ఇటీవలనే హైడ్రాకు కట్టబెడుతూ పురపాలకశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ యాక్ట్ చట్ట సవరణ బిల్లుపై కేబినెట్ లో చర్చించే అవకాశం ఉంది. ఇక వచ్చే అసెంబ్లీ సమావేశాల నిర్వహణతో పాటు చర్చించే అంశాలపై కూడా సమాలోచనలు చేయనున్నారు. ఇవే కాకుండా ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులతో పాటు కుల గణన వంటి అంశాలపై సమావేశంలో చర్చించే అవకాశం ఉంది..!మరోవైపు తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రక్షాళలను సీరియస్ గా తీసుకుంది. పరివాహన ప్రాంతంలో ఉన్న నిర్వాసితులకు ఇళ్లను కేటాయించే పనిలో పడింది. ఇప్పటికే చాలా ఇళ్లకు మార్కింగ్ కూడా చేసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా మూసీ సుందరీకరణను తీసుకుంది. ఈ నేపథ్యంలో కేబినెట్ భేటీలో ఈ విషయంపై లోతుగా చర్చ జరిగే అవకాశం ఉంది.ఇక రాష్ట్రంలో చాలా మంది రైతులు పంట పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇందుకోసం తీసుకొచ్చిన రైతు భరోసా స్కీమ్ పై కేబినెట్ చర్చించనుంది. విధివిధానాలను ఖరారు చేసే అంశంపై సమాలోచనలు చేయనుంది. ఇక రుణమాఫీ స్కీమ్ కూడా చర్చకు రానుంది. ఈ నెలాఖారులోపు మిగిలిపోయిన రైతులకు కూడా రుణమాఫీ స్కీమ్ వర్తింపజేస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై కూడా కీలకంగా చర్చించే అవకాశం ఉంది.

## పెరగనున్న మద్యం ధరలు..

**హైదరాబాద్:** తెలంగాణలో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి. ఏటా బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ఈసారి కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకుపైగా మందును తాగేశారు. పది రోజుల్లో వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది.

**17 లక్షల బీర్లు..**

రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మొత్తంలో అమ్ముడవుతుంది. ఈ సారి అదే అంచనాతో ముందుగానే ఎక్సైజ్ శాఖ అధికంగా మద్యం నిల్వలను సిద్ధం చేసుకుంది. ఆర్డర్లు కూడా ఊహించిన దాని కన్నా అధికంగా ఉండటంతో రాష్ట్ర సర్కార్ ఖజానాకు కాసుల వర్షం కురిసింది. బార్లు సైతం తగినంత స్టాక్‌ను అందుబాటులో ఉంచాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.

**స్వల్పంగా తగ్గిన ఆదాయం..**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకుగానూ అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.312 కోట్లే ఖజానాకు వచ్చింది. గతంతో పోల్చితే ఎక్సైజ్ ఆదాయం రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం. బడ్జెట్ ప్రవేశ పెట్టగా వ్యవసాయానికి ఎక్కువ ప్రియారిటీ ఇచ్చారు. అయితే బడ్జెట్ సమావేశాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్టు తెలుస్తుంది..పండుగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఖచ్చితంగా మద్యం ఉండాల్సిందే . ఎన్నికల సమయాల్లో మందు ఏరులై పారుతుంది. మద్యంతో ఎంజాయ్ చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కుంరం భీం స్పూర్తితో ఆదివాసీ అస్తిత్వ మనుగడ

# రక్షణకై మారో పోరాటానికి సిద్ధం కండి





**ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** గుడిహత్నూర్ మండలంలో గోండ్వనా రాయి సెంటర్ సార్మెడి పేందోర్ జైరాం ఆధ్వర్యంలో మండలంలోని మన్కపూర్ రాయి సెంటర్ నుంచి కాలినడకన గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని కుంరం భీం విగ్రహం వద్ద చేరుకొని ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజాలు నిర్వహించి పూలమాలలతో నివాళులర్పించి ఘనంగా 84వ కుంరం భీం వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాల్లో అవలంబిస్తున్న ప్రవేటికరణ, సరళికరణ విధానాలు ఆదివాసుల అస్తిత్వాన్ని దెబ్బతిస్తుయని ఆయన అన్నారు. కుంరం భీం స్పూర్తితో ఆదివాసీ సమాజం మెల్కోని ఆదివాసి అస్తిత్వాన్ని కాపాడుకోనుటకై మారో పోరాటానికి సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా చోరబడి, భూ ఆక్రమణలకు పాల్పడుతున్న గిరిజనేతరుల వలసలను అరికట్టాలని, కుంరం భీం పోరాట ఫలితంగా కల్పించబడిన రాజ్యాంగ పరమైన హక్కులను, చట్టాలను అమలు చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆయిన అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేందోర్ జలపతి, ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కోవ భగవాన్, సార్ మేడి పేందోర్ జైరాం, ఆదివాసి సేన మండల అధ్యక్షులు సేద్మకి భీంరావ్, ఆదివాసి నాయకులు ఉయిక లక్ష్మణ్, మేస్రం నాగ్ నాథ్, మాజీ జడ్పీటిసి బ్రహ్మానందం, కోవ జాలీం, తోడషం భూమ పటేల్, ఆత్రం భీం రావ్, పేందోర్ జగన్, పేందోర్ విశ్వనాథ్, పేందోర్ నాందేవ్, మర్సకోల నగేష్, సలాం జాకు మండలంలోని అన్ని ఆదివాసీ గ్రామాల పటేల్ లు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాల్లో కొండా సురేఖ

**హైదరాబాద్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీసీ సామాజిక వర్గం చెందిన మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ పొలిటికల్ సర్కూట్స్ లో హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి ట్రోల్ చేశారని, దాని వెనక ఆ పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఉన్నారంటూ.. ఆరోపిస్తూ చేసిన వ్యాఖ్యలతో పొలిటికల్ కాంట్రవర్సీ అయింది. సినిమా సెలబ్రిటీలతో కేటీఆర్‌కు లింక్స్ అంటూ చేసిన కామెంట్స్ సంచలనం రేపాయి అప్పటి నుండి కొండా సురేఖ వార్తల్లో ఉంటున్నారు.సినీ నటులు నాగార్జునకు చెందిన ఔ కన్వెన్షన్ కూల్చివేత నుండి మొదలైన మంత్రి కొండా సురేఖ కాంట్రవర్సీ.. ప్రస్తుతం సొంత జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫ్లెక్సీ వివాదంతో ప్రత్యక్ష ఫిర్యాదుల దాకా వెల్లింది. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. తమ తమ నియోజిక వర్గాల్లో జరిగే వ్యవహారాల్లో ఉద్దేశపూర్వకంగా కలగచేసుకుని తమకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారని పలువు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీకి ఫిర్యాదు చేయడంతో రాజకీయంగా చర్చకు



దారితీస్తోంది.ఫిర్యాదు చేసినవారిలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ఉన్నట్లు తెలిస్తోంది. ప్రోటోకాల్ ప్రభుత్వ కార్యకలాపాలు వ్యక్తిగత వ్యవహారాల్లో మంత్రి కొండా సురేఖ జోక్యం చేసుకోవడం నచ్చడం లేదని సదరు నాయకులు ఆరోపిస్తున్నారు.ఏఐసీసీ తెలంగాణ చీఫ్‌తోపాటు టీపీసీసీకి ఫిర్యాదు చేయడమే కాకుండా ఢిల్లీ హై కమాండ్ వరకు కొండా సురేఖ వివాదం వెల్లిందంటూ ప్రచారం సాగుతోంది. మంత్రి కొండా సురేఖ విషయం లో మాట్లాడాలంటూ ఏఐసీసీ కార్యదర్శి ఐఅ వేణుగోపాల్ అపాయింట్‌మెంట్ వరంగల్ ఎమ్మెల్యేలు కోరినట్లు తెలుస్తోంది. అయితే, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీప్‌దాసు మున్షీ.. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ హామీతో ఎమ్మెల్యేలు ఢిల్లీ టూర్ ప్రస్తుతం వాయిదా వేసుకున్నట్లు సమాచారం. సమస్య పరిష్కారం చేస్తాం.. పరిష్కారం కాకపోతే అప్పుడు ఢిల్లీకి వెళ్ళండి అని సర్దిచెప్పడంతో ఢిల్లీ వెళ్లడం వాయిదా వేసుకున్నట్లు తెలిసింది.మరో వైపు బీసీ మహిళా నేతగా మంత్రిగా ఉన్న తనను కావాలనే బద్నాం చేస్తున్నారని కొండా సురేఖ ఆరోపిస్తున్నారు. కేటీఆర్ తనపై విషప్రచారం చేసిన సమయంలో తాను చేసిన కామెంట్స్ పై సైతం కుట్రలో భాగంగానే రాద్ధాంతం చేశారని విమర్శిస్తున్నారు. మరి.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెలంగాణ కాంగ్రెస్ ఎలా ఫుల్‌స్టాప్ పెడుతుందో చూడాలి..!

## ఇషా ఫౌండేషన్‌లో చిన్నారులపై వేధింపులు

**హైదరాబాద్ :** అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఇషా ఫౌండేషన్ ఆధ్యాత్మికత ముసుగులో చిన్నారులపై వేధింపులకు పాల్పడే వారి పెంపకానికి కేంద్రంగా నిలుస్తుంది అని మాజీ అధ్యాపకులు యామిని రాగానే తెలిపారు. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఆశ్రమ నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఉష ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు.. విష విద్య ఇషా ఉష సంస్కృతి ఇషా నిషా హోమ్ స్కూల్లో 8,000 మంది పైగా విద్యార్థులు న్నారని తెలిపారు. ఉషా సెంటర్లో విద్యా కార్యక్రమాల పేరుతో ఇషా సంస్కృతికి చెందిన బాలికల ను అత్యధిక దీక్షలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో ఎనిమిదేళ్ల బాలికపై పలుమార్లు అత్యాచారం జరిగినప్పుడు బయటకు రాకుండా మౌనం వహించారని వారు తెలిపారు. ఉష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు తాను సాక్షాతపరమైన ఆత్మ అని మరియు కరుణతో నిండి ఉన్నాడని ఇషా సంస్కృతి మరియు ఇషా విద్యార్థు లపై జరుగుతున్న ఆకృత్యాలపై ఎప్పుడు నోరు విప్పడం లేదని తెలిపారు. 12వ తరగతి చదువుతున్న ఆల్రెడీ మరణం యజమానియం నిర్లక్ష్యం వల్లే జరిగిం దని వివరించారు. ఇషా ఫౌండేషన్ ఇషా ఎడ్యుకేషన్ చేస్తున్న ఈ దురాగతాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## ఉపా చట్టం రద్దు చేయాలి

**హైదరాబాద్ :** ఉపా చట్టాన్ని రద్దు చేసి బేషరతుగా రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని ప్రొఫెసర్ హర గోపాల్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేసారు. హైదారాబాద్ సిపిఐ ఆధ్వర్యంలో హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద నల్ల దుస్తులను ధరించి నిరసన దీక్షకు దిగారు. ప్రొఫెసర్ హర గోపాల్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడు తూ రాజకీయ నాయకులపై విచారణ లేకుండా ట్రైయల్లో మగ్గుతున్న ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సాయిబాబా లాంటి వ్యక్తులను అత్యంత క్రూరమైన ఉపా చట్టనీ కింద అరెస్టు చేసి చివరివర కూ అక్కడే ఉంచుకోవడం ఎంతవరకు సమంజసం .

# విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్లు

**వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు..?**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల :** విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్లతో వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వేదికగా మహిళల విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఫెక్ ఐడి లతో ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్, అకౌంట్ లు క్రియేట్ చేసి,లేదా మహిళల సోషల్ మీడియా అకౌంట్స్ ని హ్యాక్ చేసి అసభ్యకర వీడియోలు, ఫోటోస్ పంపుతూ మహిళలు, విద్యార్థినుల వేధింపులు గురి అవుతున్న పిర్యాదులు ఎక్కవ వస్తున్నాయని, అలాంటి వేధింపులకు పాల్పడే పోకిరిల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, సోషల్ మీడియా వేదికగా ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యంకర ఫొటోలు, వీడియోలు పంపిన, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి స్మమస్యలపై జిల్లా పోలీస్ నిఘా ఉంటుందని ఇలాంటి సమస్యలపై



మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా జిల్లా షీ టీమ్ కి పిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థినుల పేరుతో ఇంస్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి లేదా వారి అకౌంట్ హ్యాక్ చేసి వేధింపులకు పాల్పడుతున్న ఐదుగురు పోకిరీలపై కేసు నమోదు చేయడం జరిగిందని,సోషల్ మీడియా వేదికగా కానీ,పని చేసే ప్రదేశాల్లో కానీ, పాఠశాలలో, కళాశాలల్లో మహిళలను , విద్యార్థినులకు వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, మహిళలు విద్యార్థినులు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, లేదా షీ టీం నెంబర్ 87126 56425 కి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

# ఐటీఐ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**భూపాలపల్లి :** తెలంగాణ ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖ ప్రభుత్వ ఐటిఐ, భూపాలపల్లి నందు కొత్తగా ప్రవేశ పెట్టిన ఆరు అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సులల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్లో గురు వారం ప్రాంతీయ ఉప సంచాల కులు, భూపాలపల్లి, కాజీపేట ఐఐటి ప్రిన్సిపాల్స్ తో ఆడ్వాన్డ్ టెక్నాలజీన సెంటర్ లో ప్రవేశాలు, కళాశాలలో సౌకర్యాలు కల్పనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి ఆపై విద్యార్హతలు కలిగిన విద్యార్థిని, విద్యార్థులు భూపాలపల్లి, సుభాష్ నగర్ కాలనీలోని ఐటీఐ కళాశాలలో నేరుగా కానీ ఫ్టబిబిజూబః/తిబితి.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని వెబ్సైట్ ద్వారా కానీ అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 19వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఆరు అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సులలో శిక్షణ పొందటానికి ప్రభుత్వ ఐటిఐ భూపాలపల్లిలోని ఖాళీగా వున్న సీట్లు భర్తీ కొరకు 6వ విడత వాక్ - ఇన్ ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్లకు అర్హులైన విద్యార్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తు చేసేందుకు ఈ నెల 19వ తేది ఉదయం 11 గంటల వరకు అవకాశం

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి.



**వాస్తవ నేస్తం,బోనకల్ :** విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలో నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నారాయణ పురం గ్రామానికి చెందిన నంబూరి వెంకటేశ్వర్లు అనే రైతుకు చెందిన సూడి గేదె పొలంలోకి మేతకు వెళ్లిన సమయంలో వ్యవసాయ పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారంకు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. గేదె విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే తన గేదె చనిపోయిందని తనని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు నంబూరి వెంకటేశ్వర్లు వేడుకుంటున్నారు.

## మెగా రక్తదాన శిబిరం పోస్టర్ లు ఆవిష్కరణ



**వాస్తవ నేస్తం,బోనకల్:** ఈనెల 21వ తేదీన బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బోనకల్ పోలీస్ శాఖ,ప్రెస్ క్లబ్ వన్ సహకారంతో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరం పోస్టర్ లను తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,అదనపు ఎంపీడీవో మిట్టపల్లి రవికుమార్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాదేవి, యుడిసి శైలజ, చారి, ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆర్గనైజర్ ఇరుగు నవీన్ కుమార్, ప్రెస్ క్లబ్ 1 అధ్యక్షులు దేగల వేలాద్రి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మందా సత్యానందం,సంస్థ సభ్యులు తగరం రమేష్ ఉన్నారు.

## కొమరం భీమ్ కు ఘన నివాళులు



**వాస్తవ నేస్తం,బజార్హత్నూర్:** కొమురం భీం వర్ధంతి సందర్భంగా గురువారం మండలంలోని మడా గూడ గ్రామంలో గ్రామ పటేల్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆదివాసి ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు కొమరం భీమాని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ లక్ష్మణ్, దయానంద్, ప్రకాష్, నాగరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**వాస్తవ నేస్తం, బజార్ హత్నూర్(బోథ్):** పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని నియోజకవర్గ కేంద్రంలోని సీడీపీఓ కార్యాలయం ముందర అంగన్వాడి కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ సందర్బంగా రాష్టం అంగన్వాడీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షురాలు సునీత మాట్లాతూ.. రాష్టంలో 4 వేల మంది అంగన్వాడీ టీచర్స్ కు 5 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. పలుచోట్ల ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు చేయాలన్నారు. ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పవార్ జితేందర్, మండలం నాయకురాలు రేణుక, సునీత, పంచు, కౌశల్యా, కళావతి, తుదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల చిన్నారికి హార్ట్ ఎటాక్

**కరీంనగర్ :** మనిషి ఆయుష్షు గుండెపోట్లతో బేజారవుతోంది. వయసుతో సంబంధం లేకుండా క్షణాల్లో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అప్పటి వరకు కళ్లెదుటే ఆడుకున్న పాపాయి అకస్మాత్తుగా విగతజీవిగా మారింది. కరీంనగర్ జిల్లాలో ఈ విషాదకర ఘటన జరిగింది.ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన వయసు.. కష్టం, సుఖం అంటే ఏంటో కూడా తెలియని పసితనం. కానీ ఆ పసిప్రాణం గుండె జబ్బుతో బలైంది. అప్పటిదాకా ఆడుతూ పాడుతూ.. ఉల్లాసంగా కనిపించిన చిన్నారి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com